## తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ గురుమూర్తి



3


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



గురువారం 26 అక్టోబర్ 2023 పేజీలు : 6


# ప్రజాక్షేత్రంలోకి భువనేశ్వరి



- భువనేశ్వరి "నిజం గెలవాలి "బస్సు యాత్ర ప్రారంభం
- ప్రజల్లోకి భువనేశ్వరి.. 'నిజం గెలవాలి' యాత్ర
- చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మనోవేదనతో
- మృతి చెందిన వారి కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- బాధిత కుటుంబాలకు తోడుగా ఉంటామంటూ భరోసా
- మహిళలతో ముఖాముఖి
- చంద్రబాబును కాదు..రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్బంధించారు : నారా భువనేశ్వరి
- నందమూరి కుటుంబంలో పుట్టడం నా అదృష్టం
- నాన్న ఎన్టీఆర్ మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారు..
- తెలుగువారి పౌరుషం చూపాలి.. నిజం గెలవాలి
- స్కిల్ స్కాంలో ఎటువంటి ఆధారాలు లేవు
- ఈ పోరాటం భావి తరాల కోసం
- మృతి చెందిన బాధిత కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుంది
- పరామర్శ, కుటుంబాలకు ఆర్థిక సాయం, ఓదార్పుతో భరోసా
- నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" బస్సు యాత్ర ప్రారంభం

వివరాలు 2 లో

తిరుపతి బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )



# గుడ్ సమారిటన్ పై అవగాహనతో ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడాలి



- జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి
- రోడ్డు భద్రత అవగహన పోస్టర్లు , కరపత్రాలు, బుక్ లెట్స్ ఆవిష్కరణ చేపట్టిన జిల్లా కలెక్టర్

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు దృష్టి పెట్టాలని, గుడ్ సమరిటిన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రోడ్డు భద్రతా కమిటి చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరుగుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందిన రోడ్డు భద్రతా అవగాహన పోస్టర్ లు, కరపత్రాలు, బుక్ లెట్స్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు గత ఏడాదితో పోల్చితే ప్రమాదాలు తగ్గినా మరణాల శాతం తగ్గడం లేదని , రోడ్డు ప్రమాద భాదితులకు గోల్డన్ అవర్ మొదటి గంటలోపు వైద్య సహాయం అందించే చర్యలు గుడ్ సమారిటన్ ద్వార చేపట్టడానికి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రమాద భాదితులను కాపాడగలమని ఎవరైతే సహాయం అందిస్తారో ఆ వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం రూ.5 వేలు పారితోషికం ఇస్తుందని తెలిపారు. దీనికి తోడు పోలిస్ , వైద్య శాఖ, ఎన్ ఐ సి సమన్వయంతో ఐ-రాడ్ యాప్ ద్వారా ప్రమాదబాదితుల వివరాలు అప్ లోడ్ చేస్తే ఆసుపత్రికి వెళ్ళిన వెంటనే చికిత్స ప్రారంభించడానికి అవకాశం కలుగుతుందని ప్రాణాలు కాపాడిన వారమౌతామని అన్నారు. గతంలో రోడ్డు మలుపులు బ్లాక్ స్పాట్స్ ఉండేవి దాదాపు ఇప్పుడు లేకున్నా రాష్ డ్రైవ్ కారణంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, నియంత్రించాలని, రహాదారుల వెంట హెచ్చరిక బోర్డులు

..మిగతా 3 లో

ప్రజాప్రశ్న
గురువారం 26 అక్టోబర్ 2023



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' బస్సు యాత్రను ప్రారంభించారు. బుధవారం ఆమె ఉమ్మడి చిత్తూరు జిల్లా నారావారిపల్లె నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. తొలుత నారావారిపల్లెలో తన తండ్రి ఎన్టీఆర్ విగ్రహానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రగిరికి బయలుదేరి వెళ్లారు. 'నిజం గెలవాలి' బస్సు యాత్రలో భాగంగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మనోవేదనతో మృతి చెందిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామ ర్శించనున్నారు. ఆమె భువనేశ్వరి వెంట టీడీపీ నేతలు, నియోజకవర్గ నిజం గెలవాలి' బస్సు యాత్ర ప్రారంభం.చంద్రగిరి చేరుకున్న అనంతరం టీడీపీ కార్యకర్త ప్రవీణ్ రెడ్డి ఇంటికి భువనేశ్వరి వెళ్లారు. చంద్రబాబు అరెస్టు తట్టుకోలేక ప్రవీణ్ రెడ్డి ఈ నెల 17న చనిపోయాడు. దీంతో ఆకుటుంబం శోకసంద్రంలో నిండిపోయింది. ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. ఆమెను చూసి ప్రవీణ్ రెడ్డి తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. చంద్రబాబు అక్రమ అరెస్టు తన కుమారుడు ప్రవీణ్ రెడ్డి తట్టుకోలేకపోయారని విలపించారు. టీవీల్లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమాచారం వినడం, బెయిల్ రాకపోవడాన్ని తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిపారు. ప్రవీణ్ రెడ్డి కుటుంబానికి తాము అండగా ఉంటామని భువనేశ్వరి భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని పార్టీ తోడుగా ఉంటుందని ప్రవీణ్ రెడ్డి కుటుంబానికి భువనేశ్వరి హామీ ఇచ్చారు.

# ప్రజాక్షేత్రంలోకి... భువనేశ్వరి

**తిరుపతి బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నందమూరి కుటుంబంలో పుట్టడం నా అదృష్టం.. నాన్న ఎన్టీఆర్ మమ్మల్ని క్రమశిక్షణతో పెంచారని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం, అగరాలలో ' నిజం గెలవాలి ' బహిరంగ సభలో మాట్లాడిన ఆమె.. ఇది వరకు గ్రామంలో కుటుంబంతో సంతోషంగా గడిపిన క్షణాలు గుర్తుకు వచ్చి నా గుండె పిండేసిందన్నారు. మొదటిసారి ఇలా పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడుతున్నాను.. నిజం గెలవాలి.. అనే ఈ పోరాటం నా ఒక్కరిది కాదు.. మన అందరిది అన్నారు. మన బిడ్డలు, మన భావితరాల కోసం ఈ పోరాటం.. అసలు ఇక్కడ పరిపాలన ఉందా..? అని ప్రశ్నించారు. చంపడం, కేసులు, రేప్ లు, గంజాయి, భయపెట్టడం.. ఇవే రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. అభివృద్ధి ఎక్కడ..? అని నిలదీశారు. రాష్ట్రంలో అరాచకం జరుగుతోంది.. బ్రిటీష్ వారితో పోరాడినట్లుగా ఉంది.. తెలుగు వారి పౌరుషం చూపాలి అంటూ పిలుపునిచ్చారు. చంద్రబాబును కాదు.. రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు భువనేశ్వరి.. నందమూరి కుటుంబంలో పుట్టడం నా అదృష్టం.నాన్న ఎన్టీఆర్ మమల్ని క్రమశిక్షణతో పెంచారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు మూడు వేల మంది అనాథ పిల్లలకు చదువు చెప్పించాం. అనేక అపద సమయాల్లో పేదలను ఆదుకున్నాం అని గుర్తుచేశారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు ప్రజల కోసమే ఆలోచించారు. హైటెక్ సిటీ కట్టేటప్పుడు ఆయనను చూసి నవ్వారన్నారు. చంద్రబాబు తప్పులను మొదట నేనే ఎత్తి చూపే దాన్ని.. కానీ, ఆయన ఒక విజన్ తో ఆలోచించేవారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా జైలులో ఆయన్ను నిర్బంధించారంటూ భావోద్వేగానికి గురయ్యారు. స్కిల్ స్కాం లో ఎలాంటి ఆధారాలు లేవు.. అనేక కొత్త కేసులు పెడుతున్నారు. ఎందులోనూ ఆధారాలు లేవన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనూ చంద్రబాబు ఎంతో ఆవేదన చెందారని గుర్తుచేసుకున్నారు భువనేశ్వరి.కానీ, ఆయనపై అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మొన్న చిత్తూరు జిల్లాలోనూ చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టారు.. పుంగనూరులో సైకిల్ యాత్ర చేస్తున్న వారిపై అత్యంత దౌర్జన్యంగా వ్యవహరించారు. మీరు ఎంత బాధ పెట్టినా మా వాళ్లు తగ్గరు అని హెచ్చరించారు. లోకేష్ ను సైతం యువగళం యాత్రలో ఇబ్బంది పెట్టారు.. మాట్లాడే మైక్, చివరకు స్టూల్ కూడా లాక్కెల్లిపోయారని మండిపడ్డారు. ఇవాళ కాకపోయినా రేపు అయినా ఆయన జైలు నుంచి వస్తారు.. మానసికంగా ఇబ్బంది పెడితే దెబ్బ తీయవచ్చని అనుకుంటున్నారు. ఆయన చాలా స్ట్రాంగ్ అని వాళ్ళకి తెలియదన్నారు. ధైర్యంగా ముందుకు వచ్చి ఆయన ఇంకా కష్టపడతారు.చేయి చేయి కలిపి మనం పోరాడాలి అంటూ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు.



## ప్రతి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది

టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర ప్రారంభమైంది. బుధవారం ఉదయం నారావారిపల్లెలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె నివాళులర్పించారు. అనంతరం చంద్రగిరికి చేరుకున్నారు. ప్రవీణ్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు. టీడీపీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు అరెస్ట్‌తో ఆవేదన చెంది మరణించిన తెదేపా కార్యకర్తలు, అభిమానుల ఇళ్లకు వెళ్లి బాధిత కుటుంబీకులను భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. తొలిరోజు బుధవారం తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఎ.ప్రవీణ్‌రెడ్డి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. రూ.3లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ధైర్యంగా ఉండాలని.. కుటుంబానికి తామంతా అండగా ఉంటామని భువనేశ్వరి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన అనంతరం కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం పాకాల మండలం నేంద్రగుంటకు చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కనుమూరి చిన్నబ్బ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ఓదార్పు చెప్పారు. భువనేశ్వరి వెంట మాజీ శాసన సభ స్పీకర్ ప్రతిభా భారతి, ఎమ్మెల్సీ పంచమూర్తి అనురాధ, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, నారా కుటుంబీకులు, మాజీ మంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చల్లా బాబురెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి సింగు సుధా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లంకెల లలిత, అమ్ములు, సునిత, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







### భువనేశ్వరి పర్యటన వివరాలు..

'నిజం గెలవాలి' బస్సు యాత్రను బుధవారం ప్రారంభించిన భువనేశ్వరి తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. తొలి విడత చంద్రగిరి, తిరుపతి, ఎ.శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో మూడు రోజుల పర్యటన ఖరారైంది. ఈ మూడు రోజుల పాటు ఆమె ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ బాధిత కుటుంబాలు ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తారు. మధ్యాహ్నం తర్వాత నుంచి మహిళలతో ముఖాముఖీ సమావేశాల్లో పాల్గొంటారు. తొలి రోజైన బుధవారం 25న చంద్రగిరిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 26న తిరుపతిలో, 27న శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో భువనేశ్వరా. పాల్గొంటారు.



ప్రజాప్రశ్న
గురువారం 26 అక్టోబర్ 2023

# గుడ్ సమారిటన్ పై అవగాహనతో ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు వంటివి పక్కగా వుండాలని అన్నారు. తిరుమల ఘాట్ రోడ్డు ప్రయాణం నిర్దేశించిన సమయం పాటించేలా చూడాలని, శ్రీనివాస సేతు పై ఆర్ టి సి సహా వాహనదారులు ఆపోజిట్ (ఎదురుగా ) వస్తున్నారని గుర్తించామని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రదానంగా తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ వద్ద సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఏర్పాటు ఐ ఐ టి సహకారంతో రూపుదిద్దు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా రోడ్డు భద్రతా కమిటి కన్వినియర్ మరియు జిల్లా రవాణా శాఖ అధికారి సీతారామి రెడ్డి , రాష్ట్ర రోడ్డు భద్రతా కమిటి మెంబర్ సునీల్ చక్రవర్తి , ట్రాఫిక్ డి ఎస్ పి నరసప్ప, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీనివాసులు, ఎన్ హెచ్, డి ఇ నాగరాజు, కార్పోరేషన్ ఎస్ ఇ మోహన్ , టి పి ఓ మధుసూదన్ , డి సి హెచ్ ఎస్ ఆనంద్ , డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డి పి ఎం శ్రీనివాస రావు, ఎన్ ఐ సి ప్రసాద్, ఎస్ వి ఆర్ ఆర్, సూపరిన్ టెన్ డెంట్ రవిప్రభు, జిల్లా లోని మునిసిపల్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టంగా వుండాలి

▶▶ జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జిల్లలో ఎక్సైజ్ పాలసీ పగద్భందీగా అమలు చేయాలని రాష్ట్ర సరిహద్దు ఎస్ ఇ బి చెక్ పోస్ట్ ల వద్ద మరింత పటిష్ట నిఘా వుండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలో అమలవు తున్న ఎక్సైజ్ పాలసీ పై జిల్లా కలెక్టర్ ఎకైజ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బెల్ట్ షాపుల నియంత్రణ, ఇతర రాష్ట్రాల నుండి మద్యం తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తీ స్థాయిలో అరికట్టాలని అన్నారు. మద్యం అమ్మకాలకు సంబంధించిన మొత్తాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చలాన్ల ద్వారా చెల్లింపులు జరగాలని సూచించారు. మద్యం ధరలపై వున్న రేట్లకే అమ్మకాలు జరగాలని తేడా వున్నట్లు తెలిస్తే తప్పని సరి చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో వున్నన అమ్మక కేంద్రాల్లో స్టాక్ వెరిఫికేషన్ తరచూ జరగాలని సూచించారు. షాపుల రెన్యువల్ వివరాలు ఖచ్చితంగా నమోదు జరగాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారి రాజేంద్ర , ఎక్సైజ్ సూపరిన్ టెన్ డెంట్ జానికిరాం, ఎ ఇ ఎస్ లు, గూడూరు- రమేష్ , తిరుపతి - నాగరాజ రెడ్డి , బెవరేజస్ ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

## తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ గురుమూర్తి

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న మొదటి, రెండవ ఫ్లాట్ ఫార్మ్ లను కలిపే అండర్ పాస్ లను పరిశీలించారు. అండర్ పాస్ లలో నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మొదటి ఫ్లాట్ ఫార్మ్ పై నిర్మిస్తున్న క్యాంటీన్ మరియు ఫ్లాట్ ఫార్మ్ షెల్టర్ లను కూడా పరిశీలించారు. నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి రైల్వే స్టేషన్ ను జనవరి నెలకంతా అందుబాటులోకి తీసుకు రావాలని రైల్వే అధికారులను కోరారు. ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే తిరుపతి ప్రధాన రైల్వే స్టేషన్ పై భారం తగ్గుతుందని తిరుమల విచ్చేసే యాత్రికులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. అలాగే హీరో హెూండా షోరూమ్ వద్ద మరియు సిఆర్ఎస్ వద్ద నిర్మించ తలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జిల టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కూడా వారిని కోరారు. ఈ తనిఖీలో ఎంపీ గురుమూర్తి గారితో కలిసి దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ మరియు వారి సిబ్బంది కలిసి పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం : గోవింద వాసు మాదిగ



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్ లో నవంబర్ లో జయిగు విశ్వరూప మహా సభకు జన సమీకరణలో భాగంగా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధం సంఘాల సభ్యులు సమావేశం అవడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యద ర్శి గోవిందు వాసు మాదిగ మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహా సభను గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారు నవంబర్ నెలలో హైదరాబాద్ లో జరపతలపెట్టనున్నట్లు తెలియజేస్తూ వున్నాము. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మాదిగ మాదిగ ఉప కులాలు దాదాపుగా 30 లక్షల మంది మాదిగలతో తమ విశ్వరూపాన్ని చూపనున్నట్లు కూడా తెలియజేస్తూ వున్నాము. మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ లేకుంటే వాళ్ళ భవిష్యత్తు, వాళ్ళ విద్య,ఉద్యోగ, రాజకీయ మరియు అభివృద్ధి రంగాలలో దశాబ్దాలా కాలంగా వెనకడుగు వేస్తూ అన్యాయం అయిపోతు వున్నారు మాదిగ జాతి. ఏవిధంగా చూసినాకూడా ఎన్నో కమిషన్లు కాంగ్రెస్ పార్టీ గతంలో లోకూరు కమిషన్ అన్నీ కమిషన్లు కూడా ఎస్సీ ల్లో కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ జరగి తీరాలని కమిషన్ రిపోర్ట్ లు ప్రభుత్వాలకి ఇచ్చినా ప్రభుత్వాలు మాదిగలను ఇన్నాళ్లు కూడా మోసం చేస్తూ వస్తున్నాయి. కాబట్టి రాబోయే శీతకాల సమావేశాల్లో, బిజెపి ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే %ాజ% వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి దాదాపుగా తొమ్మిదిన్నర పది సంవత్సరాలు గడుస్తూవుంది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాకూడా మాదిగలను మభ్యపెడుతూ మోసం చేసే విధంగా చేస్తూవుంది. ఇప్పుదు ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలో వున్నప్పుడు దాదాపుగా రెండు కమిషన్లు వేసింది, ఒకటి ఉషామేహరా కమిషను రెండు లోకూర్ కమిషన్ దాదాపుగా పంజాబ్, కర్ణాటక, తమిళనాడు ఇతర రాష్ట్రాలలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు జరిగి నిలుపుదల చేసి ఆంధ్రప్రదేశ్ లో కూడా చంద్రబాబు నాయుడు నాలుగున్నర సంవత్సరాల పాటు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రపతి ఆమోదంతో చేపట్టినా సాంకేతిక లోపంతో సుప్రీంకోర్టు లో కొట్టివేయగా మరలా కూడా మాదిగ జాతి అన్ని అభివృద్ధి రంగాలలో వెనకబడటం జరిగింది. కాబట్టి ఖచ్చితంగా అన్ని పార్టీలు అన్ని కమిషన్లను పునః పరిశీలించి మాదిగల కోరిక సరైనదే మాదిగల కోరికకు పార్లమెంట్ ఆమోదం తెలపాల్సిందే అని మాటలతో మభ్యపెడుతున్నారు కానీ చట్ట సభల్లో మాట్లాడి దానికి కార్యరూపం దాల్చటం లేదు ఇప్పుడిప్పుడే సుప్రీం కోర్ట్ లో కూడా ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్ట్ జడ్జి చంద్ర చూడ్ ఫుల్ బెంచ్ ఏర్పాటు చేసి ఈ రిజర్వేషన్ల వర్గీకరణ పై తమ తీర్పుని తెలుపుతామని చెప్పిన దానికి కూడా మేము స్వాగతిస్తా వున్నాం ఎందుకంటే మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరగతాదనే ఏకైక లక్ష్యంతోనే మంద కృష్ణమాదిగ దాదాపుగా 29 సంవత్సరాలు కాలంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేస్తూనే వున్నారు. హైదరాబాద్ లో నవంబర్ లో జరిగే విశ్వరూప మహాసభను ఇదే చివరి పోరాటం అని మాదిగల విశ్వరూపాన్ని హైదరాబాద్ లో చూపించాలి. ఈ విశ్వరూప మహా సభకు ఇంటికి ఒకరు చొప్పున ఇళ్లకు తాళలు వేసుకుని రావాలి లేదంటే ఇంటికి ఒక బిడ్డ చొప్పున కూడా హైదరాబాద్ కు తరలి వచ్చి తమ విశ్వరూపాన్ని చూపితే గాని దేశంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లాంటి పార్టీలు కూడా కనువిప్పు చేసుకుని మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను గ్రహించి సుప్రీం కోర్ట్ ద్వారా అయినా పార్లమెంట్ ద్వారా ఏవిధంగా అయినా మాదిగల కోరిక నెరవేర్చే విధంగా నవంబర్ నెల ఆఖరులోపు మా విశ్వరూపాన్ని చూపించే లోపే మాకు తగిన న్యాయం చేస్తారని కూడా మేము ఆశిస్తా వున్నాం. అలా చేయని పక్షంలో మాత్రం మాదిగలు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు మందకృష్ణ మాదిగ, మాదిగ జాతికోసమే మరో అంబేద్కర్ ల మాకు పుట్టి ఆయన పోరాట పటిమను ప్రతీ మాదిగ బిడ్డలో చొచ్చుకుపోయే విధంగా ఆయన మాకు కార్యరూపం చేసి వున్నారు కాబట్టి మేము ఖచ్చితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా నవంబర్ లో మాదిగల విశ్వరూపాన్ని హైదరాబాద్ లో చూపించబోతువున్నాం అనే విషయాన్ని ఇరు పార్టీలు ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ అయితేనేమి అధికారంలో ఉన్న బిజెపి అయితేనేమి గ్రహించి వెంటనే మాకు పార్లమెంట్ లో సుప్రీం కోర్ట్ ద్వారా ఏవిధంగా అయినా మా ఎస్సీ వర్గీకరణకు చట్టభద్దత కల్పించి మాకు న్యాయం చేయాలని కోరుకుంటూ వున్నాము. అలా న్యాయం జరక్కే మేము చాలా కాలంగా అన్యాయం అయిపోతా వున్నాం. ఆ విధంగానే మాకు రాజకీయంగా విద్య పరంగా అభివృద్ధి పరంగా మాదిగలు మాదిగ విద్యార్థులు మాదిగ ఉపకులాలు కనీసం చేతి వృత్తులు చేసుకునే చర్మకారులు దగ్గర నుంచి చెప్పులు కుట్టుకునే చేతులు కూడా నశించిపోయాయి ఎందుకంటే యావత్తు రిజర్వేషనలను ఎస్సీ ల్లోని ఒకే మాల సోదరులు అనుభవిస్తున్న కారణంగా మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగింది రాజకీయాల్లో అన్యాయం జరిగింది అభివృద్ధిలో అన్యాయం జరిగింది విద్యలో కూడా అన్యాయం జరగతావుందని మేము చాలా కాలంగా దాదాపు 30 సంవత్సరాలుగా మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నా, ప్రభుత్వాలు మాటలతో చెప్తున్నారు కానీ కార్యరూపం దాల్చటం లేదు కాబట్టి తక్షణం వెంటనే మాకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను చేపట్టి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వున్నాం దానిలో భాగంగానే మాకు ఏ పార్టీ అయితే వచ్చే 2024 ఎన్నికల్లో మాదిగలకు న్యాయం చేసి ఎస్సీ వర్గీకరణన చట్టభద్దత కోసం పార్లమెంట్ లో ఏ పార్టీ అయితే చట్టం చేస్తాదో ఆ పార్టీకే మేము కట్టుబడి దేశవ్యాప్తంగా ఉన్న మాదిగలంతా ఆ పార్టీనే గెలిపించేదానికి మేము సిద్ధంగా వున్నాం అని కూడా ఈ సందర్బంగా తెలియ చేస్తువున్నాం. ఆ విధంగా మాకు చట్టం చేయని పక్షంలో మాదిగలంతా ఏకమై ఎవరైతే మాకు అన్యాయం చేస్తారో ఆ పార్టీలను కూడా వచ్చే ఎన్నికల్లో ఓడించేదానికి నిర్మొహమాటం లేకుండా కష్టపడి పనిచేస్తాం అనికూడా తెలియజేస్తా వున్నాం.

# అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరులో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎపిఎంఎఫ్) జిల్లా కన్వీనర్ ఐ మల్లికార్జున కోరారు. నెల్లూరు లో బుధవారం ఏపీ ఎంఎఫ్ నాయకులు కలెక్టర్ హరి నారాయణన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ నెల్లూరులో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవన్నారు. నెల్లూరు నగరం తో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న విలేకరులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నెల్లూరు నగరంలో పనిచేస్తున్న విలేకరులకు అక్రిడియేషన్తో సంబంధం లేకుండా స్థలం ఇవ్వాలని, మండల కేంద్రంలో పనిచేస్తున్న వారికి 30 అంకణాలు స్థలం ఇవ్వాలని కోరారు. వివిధ పత్రికల్లో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ ఏడాది అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కలెక్టర్ స్పందించి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఒక యూనియన్ నిర్వాకంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం అక్రిడేషన్ను అర్హతగా చూపిందని పేర్కొన్నారు. కలెక్టర్ స్పందిస్తూ తొమ్మిది అంకణాల స్థలం ఇవ్వడం వరకు తన పరిధి అని, ప్రభుత్వం నుంచి జీవో వస్తే ఎక్కువ స్థలం ఇచ్చేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. స్థలానికి దరఖాస్తు చేసుకునే జర్నలిస్టులు సమాచార శాఖ డిడి వద్ద తమ దరఖాస్తులు ఇవ్వచ్చని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ జిల్లా కో కన్వీనర్లు శ్రీహరి, మహమ్మద్ రఫీ, నయీమ్ ఖాన్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ఎస్ డి ఆరిఫ్, ఎస్ ఎం బాషా, హుస్సేన్, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న గురువారం 26 అక్టోబర్ 2023



## వైభవంగా మహాలక్ష్మమ్మ అమ్మవారి...

# విగ్రహ ప్రతిష్ట

అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న -వైకాపా సీనియర్ నేత పోనకా శివకుమార్ రెడ్డి -స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పోనకా దేవసేనమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : గూడూరు పట్టణంలోని బొడ్డు చౌక వద్ద కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా జరిగాయి. బుధవారం ఆలయంలో జరిగిన చండీ హోమం, కుంభాభిషేక పూజా కార్యక్రమాల్లో వైకాపా నేత పోనకా శివకుమార్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ దంపతులు పాల్గొన్నారు. వీరికి ఆలయ మర్యాదలతో నిర్వాహకులు స్వాగతం పలికారు. శివ కుమార్ రెడ్డి, దేవసేనమ్మ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోనక దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కోదండ రామయ్య, సాయి, నిర్వాహకులు ముని, సురేష్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.









ప్రజాప్రశ్న
గురువారం 26 అక్టోబర్ 2023

## జగన్మోహన్ రెడ్డి కుట్రల పై..

# జనం అప్రమత్తంగా ఉండాలి

▸▸ తేదేపా సీనియర్ నేత డాక్టర్ మస్తాన్ యాదవ్

**డాక్టర్ మస్తాన్ యాదవ్ కు ఘన స్వాగతం పలికిన తెదేపా నాయకులు జగన్మోహన్రెడ్డి అరాచకాలే భస్మా సుర హస్తంలా వైసీపీని ముంచడం తథ్య మన్నారు. చంద్రబాబు నాయుడుకు దైవం అండగా ఉందని, జగనాసురుడిని రాష్ట్రం నుంచి తరిమేయాలని ప్రజలు నిశ్చయించుకున్నారన్నారు. బాబాయి మర్డర్ నుంచి చంద్రబాబు అరెస్టు వరకు ఒకొక్క ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కే యమపాశం కానున్నాయన్నారు.నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తే, ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయించి మా నాయకుని రిమాండ్ కి పంపింది.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ రోజు ఈ కార్యక్రమం చేపట్టాము.మేము చేస్తున్న ఈ కార్యక్రమాలను అడ్డుకునేందుకు ఈ డివిజన్ పోలీస్ అధికారి ముందుగానే వచ్చి మా పార్టీ కార్యాలయం ను ముట్టడి చేయించారు.మేము అడుగుతున్నాం పోలీస్ వారిని ఎం చేస్తే ఇలా మా పార్టీ కార్యాలయం లను ముట్టడి చేసి చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారో తెలియడం లేదు.మేము ఏమైనా ప్రజలకు ఇబ్బందులు కలిగించామా.. ఎందుకు ఇలా పోలీస్ వారు వ్యవహరిస్తున్నారో మీకే తెలియాలి అని అన్నారు.**





**వెంకటగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** డాక్టర్ మస్తాన్ యాదవ్ ఘన స్వాగతం పలికి శాలవాలతో ఘనంగా సత్కరించారు.వెంకటగిరి మండలం, పారువోలు పంచాయితీ విశ్వనాధపురం ఎస్టి కాలనీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ .చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం . అనే కార్యక్రమం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.అందులో భాగంగా బుధవారం విశ్వనాధపురం ఎస్టీ కాలనీ లో చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం ...! కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముందుగా శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లికి పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని,బాబు ఆరోగ్యం మెరుగుపడాలని,కడిగిన ముత్యంలా త్వరగా విడుదల కావాలని అమ్మవారిని కోరుకొని స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో,కార్యకర్తలతో,కలి గ్రామం అంతా తిరిగి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి,బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు.అలాగే చంద్రబాబు విడుదల చేసిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ రానున్న 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు సూచించారు.డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలియజేస్తూ ఈ కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి బాబు అక్రమ అరెస్టును ప్రజలందరికీ వివరించునన్నారు.డాక్టర్ మస్తాన్ యాదవ్ డాక్టర్ కావడంతోవిశ్వనాథంపురం ఎస్టీ కాలనీ ప్రజలందరికీ వైద్య సూచనలు తెలిపి వారికి ఆరోగ్యానికి సంబంధించిన మై.డాక్టర్ పెయిన్ రిలీఫ్ ఆయిల్స్ అందించారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి యోజకవర్గతెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మండలంలోని చిలమానుచేను గ్రామ సమీపంలో ని పాత ఐజేఎం ప్లాంట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. చిలమానుచేను గ్రామానికి చెందిన ముంతల పద్మజ (35) స్కూటీపై గూడూరు నుంచి ఇంటికి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈమె గూడూరులోని మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తోంది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్సై దారం ఆదిలక్ష్మి సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించి మృతురాల్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా మహారాజ గోపుర కలశ ప్రతిష్ట



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణ సమీపంలోని తిమ్మాజీ కండ్రిక వద్ద స్వర్ణముఖి నది తీరంలో వెలసి ఉన్న శ్రీ అభయా అనుగ్రహ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించిన మహారాజ గోపుర కలశ ప్రతిష్ట బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం కలశ ప్రతిష్ట చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వాచార్యులు ఉదయగిరి అనంత నారాయణ చార్యులు కలస ప్రతిష్ట ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆలయ పర్సన్ ఇన్ మేనేజ్మెంట్ పి నర్సింగరావు, తిమ్మాజీ కండ్రిక సర్పంచ్ నల్లూరు ప్రకాష్,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి, తిమ్మాజీ కండ్రిగ మాజీ సర్పంచులు లొడారి మనోహర్,పి రమణయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య, వైసిపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి,వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్‌కు నేదురుమల్లి అభినందనలు



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** స్కిల్ డెవలప్మెంట్ చైర్మెన్ గా రెండవసారి బాధ్యతలు చేపట్టిన కొండూరు అజయ్ రెడ్డికి,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## తెలుగు గంగ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన

▸▸ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలోని ఎల్ ఏ సాగరంలో నూతనంగా నిర్మిస్తున్న తెలుగు గంగ ఏడవ బ్రాంచ్ కెనాల్ భవన నిర్మా ణా టనికి బుధవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు గంగానీటి ద్వారా ఈ ప్రాంతం సస్య శ్యామలంగా మారుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,కటకం జయరామయ్య,అన్నమేడు చంద్రారెడ్డి, పేట చంద్రారెడ్డి, షేక్ రహంతుల్లా, సాదు మోహన్,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ బాడ్మింటన్ పోటీలలో గౌస్ జట్టుకు గోల్డ్ మెడల్




**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గోవాలో నిర్వహించిన 37వ జాతీయ స్థాయి షటిల్ బాడ్మింటన్ క్రీడా పోటీలలో మిక్సెడ్ డబుల్స్ విభాగంలో ఆంధ్ర జట్టు క్రీడాకారులు ఛాంపియన్స్ గా నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకూ గోవాలో షటిల్ బాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో ఆంధ్ర రాష్ట్రం తరపున మిక్సెడ్ డబుల్స్ విభాగంలో షేక్ గౌస్, పూజా దండు జట్టు ప్రాతినిధ్యం వహించారు. ఫైనల్స్ లో తెలంగాణ జట్టు క్రీడాకారులు నవనీత్ బొక్కా, కే. మనీషా జట్టుపై వరుస రెండు సెట్లలో గెలుపొంది నేషనల్స్ టైటిల్ కైవసం చేసుకున్నారు. ఆంధ్ర షట్లర్లు నేషనల్ ఛాంపియన్స్ గా నిలవడంతో రాష్ట్రంలో షటిల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గూడూరులో సంబరాలు : గూడూరు నివాసి షేక్ గౌస్ మిక్సెడ్ డబుల్స్ లో నేషనల్ ఛాంపియన్ గా నిలవడంతో ది యంగ్ గూడూర్ షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుక న్నారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మూడు నెలల క్రితం గౌస్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్స్ టైటిల్ సిద్ధార్థ్ తో కలిసి కైవసం చేసుకున్నాడని, విజయాల పరంపర కొనసాగిస్తున్న గౌస్ అంతర్జాతీయ స్థాయిలోనూ చక్కగా రాణించాలని ఆకాంక్షించారు.